# స్వీయ గణనతో జనగణన వేగవంతం






శుక్రవారం 1 మే 2026 పేజీలు : 8

# రైతన్న కష్టం బుగ్గిపాలు

**పార్డి(కె), ధార్‌కుభీర్, నిగ్వ గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు**

**43 ఎకరాలు.. సుమారు రూ.27 లక్షల నష్టం**



**కుభీర్**

నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పార్డి(కె), ధార్‌కుభీర్, నిగ్వ గ్రామాల్లో కోతకోసి కుప్పలు పోసి నూర్పిడి చేస్తే చేతికొచ్చే మొక్కజొన్న పంట షార్ట్ సర్క్యూట్ వల్ల గురువారం 21 మంది రైతులకు చెందిన మొక్కజొన్న 43 ఎకరాల్లో కాలిబూడిదైంది. ఎండ తీవ్రతతోపాటు బలమైన గా లులు వీస్తుండడంతో ఒకరి చేను నుంచి మరొకరి చే నుకు మంటకు వ్యాపించాయి. పార్డి(కె)లో కొరండ్ల నర్సయ్య, కొరండ్ల ఓం ప్రకాశ్, మెంచు పోశెట్టి, శీలేవార్ తిరుపతి, మహబూబ్, తిర్మన్‌పెల్లి సంబాజీ, అహ్మద్, యాసిన్, నిగ్వలో దొంతుల భోజన్నలకు చెందిన మక్క పంటలు దగ్ధమయ్యాయి. ధార్ కుభీర్‌లోని ఏడుగురు రైతులకు చెందిన 15.20 ఎకరాల్లోని పంట కాలి బూడిదైంది. అగ్ని మాపక శకటం భైంసా నుంచి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చా రు. మొత్తం ఆస్తి నష్టం రూ.26.72 లక్షలుగా అంచ నా వేసినట్లు ఎమ్మార్వై నరేశ్ తెలిపారు. సర్పంచులు బందెల సత్యనారాయణ, తోకల మారుతి, ఎస్సై శ్రీనివాస్, ఏఈవో నారాయణ చేలను పరిశీలించారు.

**తరోడా గ్రామంలో..**

ముథోల్, ఏప్రిల్ 30 : తరోడా గ్రామ శివారులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 12 ఎకరాల మొక్కజొన్న దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. చేతికొచ్చిన ఐదెకరాలు, నిజామొద్దీన్ 3, సికిందర్ ఖాన్ 2, ఏయఖాన్ 2 ఎకరాల పంట కాలిబూడిదైనట్లు వివరించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

# త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం గాదిగూడ మండలంలోని పిప్రి (కొలం గూడ) గ్రామంలో ఆయన ఆక స్మికంగా పర్యటించి ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అ మలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# మే 10 వరకు స్వీయ గణన చేసుకోండి

## కలెక్టర్ హరిత పిలుపు

## మే 11 నుంచి ఇంటింటి జనగణన

జనాభా గణన 2027 మొదటి విడతలో భాగంగా మే 10 వరకు పౌరులు స్వీయ గణన ద్వారా తమ ఇంటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత కోరారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.



# సీఎంపీఎఫ్ పెన్షన్ వ్యవస్థలో అసమానతలు బొగ్గు పెన్షనర్ల ఆవేదన

## ఏటా 4 వేల కోట్ల ఖర్చు... కానీ కనీస పెన్షన్ వెయ్యి రూపాయలకంటే తక్కువ

## 5.20 లక్షల మంది పెన్షనర్లు -- లక్ష మందికి తీవ్ర ఇబ్బందులు

**మంచిర్యాల, 30,ఏప్రిల్ (ప్రజాజ్యోతి):**కోల్ ఇండియా పరిధిలో పనిచేసి పదవీ విరమణ పొందిన బొగ్గు గని కార్మికుల పెన్షన్ వ్యవస్థలో తీవ్రమైన అసమానతలు వెలుగులోకి వస్తున్నాయి. సుమారు 5 లక్షల 20 వేల మంది పెన్షనర్లకు ఏటా దాదాపు 4 వేల కోట్లను ఖర్చు చేస్తున్నప్పటికీ, లక్ష మందికి పైగా పదవీ విరమణ పొందిన కార్మికులు మరియు వారి ఆధారితులు నెలకు ఒకే వేయి కంటే తక్కువ పెన్షన్‌తో జీవనం సాగించడం ఆందోళన కలిగిస్తోంది. కొంతమంది పెన్షనర్లు 300 లోపే పొందుతున్న పరిస్థితి ఉంది. పెన్షన్ వ్యవస్థలో ఉన్న ఈ అసమానతలపై కార్మిక సంఘాలు ఎన్నోసార్లు కనీస పెన్షన్‌ను 1,000 కు పెంచాలని డిమాండ్ చేయగా మార్చి 2024 అమలు కాబడుతుంది. కానీ ఫ్యామిలీ పెన్షన్-1971 వారికి ఈ అవకాశం కల్పించలేదు.

**పాత పథకాల పరిమితులు.....**

1971లో ప్రవేశపెట్టిన కుటుంబ పెన్షన్ పథకం ప్రారంభంలో ఉద్యోగంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు మాత్రమే పరిమితమైంది. నెలకు 320 నుంచి 720 వరకు ఇచ్చే ఈ పెన్షన్ కూడా ఏడేళ్ల తర్వాత సగానికి తగ్గించబడేది. తద్వారా పింఛను వ్యవస్థపై అసంతృప్తి పెరిగింది. 1998 పెన్షన్ పథకం ఆశలు, నిరాశలు గా ఉందని చెప్పవచ్చు. 1998లో కొత్త పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ, అది అన్ని కార్మికులకు సమాన ప్రయోజనం ఇవ్వలేక పోయింది. నెలకు 125 నుంచి 300 వరకు మాత్రమే లభించే పరిస్థితులు ఏర్పడ్డాయి. పథకం అమలు ప్రక్రియలో ఆలస్యం, అర్హత ప్రమాణాల్లో పరిమితులు కారణంగా అనేక మంది కార్మికులు నష్టపోయారు. నిధుల సమీకరణలో మార్పులు వచ్చాయి. వేతన ఒప్పందం-10 తర్వాత యాజమాన్యం, కార్మికులు తలా 7 శాతం చొప్పున పింఛను నిధికి వాటా చెల్లిస్తున్నారు. అదనంగా 2021 నుంచి ప్రతి టన్ను బొగ్గుపై 10 సెస్ విధించడంతో ఏటా సుమారు 700 కోట్లు నిధికి చేరుతున్నాయి. తరువాత దీన్ని 20 కి పెంచే నిర్ణయం తీసుకొని అమలు కాబడుతుంది. భవిష్యత్తులో టన్నుకు మరింత సెస్ పెంచితే నిధి మరింత బలోపేతం అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పెన్షన్ నిధి స్థితి ని పరిశీలిస్తే, ప్రస్తుతం




సీఎంపీఎఫ్ నిధిలో సుమారు 21 వేల కోట్లు ఉండగా, వడ్డీ ఆదాయం ద్వారా లోటును భర్తీ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వేల కోట్ల లోటు ఉన్నప్పటికీ, 2040 వరకు పెన్షన్ చెల్లింపుల్లో పెద్దగా సమస్య ఉండదని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి సంవత్సరం పెరుగుతున్న భారము అంశం పై కూడా చర్చ జరుగుతుంది ప్రతి ఏడాది సుమారు 15 వేల మందికి పైగానే కార్మికులు పదవీ విరమణ పొందుతుండడంతో పెన్షనర్ల సంఖ్య పెరుగుతోంది. దీని వల్ల భవిష్యత్తులో పెన్షన్ భారం మరింత పెరగనున్నది.


**పునర్విమర్శ అవసరం.................**

పెన్షన్ వ్యవస్థను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా పునర్విమర్శించి, కనీస పెన్షన్ పెంపు, సెస్ పెంపు, నిధుల సమీకరణలో మార్పులు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. సీఎంపీఎఫ్ బోర్డును పునర్వ్యవస్థీకరించి, పెన్షన్ విధానంలో సంస్కరణలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనికి కొన్ని పరిష్కారం మార్గాలను సూచిస్తున్నారు. ఏటా వేల కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, కనీస పెన్షన్ కూడా అందని పరిస్థితి బొగ్గు కార్మికుల జీవితాల్లో ఉన్న వాస్తవాన్ని బయటపెడు తోంది. పెన్షన్ పెంపు, సమానత్వం సాధించడంలో ప్రభుత్వం, కోల్ ఇండియా తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పెన్షనర్లు కోరుతున్నారు.

# జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 30 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దిష్ట కాలంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా వేగంగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్లతో క్రిటికల్ కేర్ విభాగాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుత్తేదారులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.



అనంతరం మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, ఆర్‌డీఓ శ్రీనివాస్ రావుతో కలిసి ప్రజల దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న జాతీయ రహదారి 63, 163జి పనులకు సంబంధించిన భూ సేకరణ, దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మేడే వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల, 30,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే సందర్భంగా వాల్ పోస్టర్ ను మంచిర్యాల ఎమ్మెల్యే గురువారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మే డే వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని అ న్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మేయర్ ధరణి మధు, కార్పొరేటర్ సదానందం, సంఘం గౌరవాధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ, నస్పూర్ అధ్యక్షులు, విలీన గ్రామాల అధ్యక్షులు, కార్మికులు పాల్గొన్నారు.

# నేతకానీలను విస్మరించిన ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి. ఎస్ సి టి చైర్మన్ సాయిని ప్రసాద్.




**జన్నారం,ఏప్రిల్30(ప్రజాజ్యోతి)** నేతకానీలను నిస్మరించిన ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఎస్.సి.టి చైర్మన్ సాయిని ప్రసాద్ పిలుపునిచ్చారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జనాభా గననలో నేతకాని కులాన్ని సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ ,రాజకీయ రంగాల్లో అణిచివేయాలనే దురుద్దేశంతో కుల గణనలో చేర్చకపోవడాన్ని వ్యతిరేకిస్తూ సాయిని ప్రసాద్ నేత ఆధ్వర్యంలో గురువారం రోజున తెలంగాణ తల్లి విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టి తాసిల్దారు బిక్కయ్యకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతకానిలు ఐక్యంగా ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఏ కులానికి రాని సమస్య నేతకాని కులానికి రావడం అనేది యాదృచ్ఛిక చర్య కాదని ఇది కుట్రపూరిత చర్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బోర్లకుంట ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి గంగాధర్ మహమ్మదాబాద్ గ్రామ సర్పంచ్ రామటంకి శంకర్, మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్ మండల కార్య నిర్వహణ అధ్యక్షులు జాడి వెంకటేశ్, విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి దుర్గం వినోద్ పట్టణ కమిటీ అధ్యక్షులు దుర్గం వసంత్, సిఐటియు నాయకులు కూకటికారి బుచ్చయ్య కుల సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ మేరకు బోర్‌వెల్ ఏర్పాటు ప్రజలకు నీటి సమస్యకు పరిష్కారం

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



మంచిర్యాల, 30 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):మున్సిపల్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ళ 12వ డివిజన్‌లో ప్రజలకు నీటి సమస్యకు పరిష్కారం లభించింది. రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్‌వెల్ మోటార్‌ను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కార్పొరేటర్ కస్తూరి నాగరాజు మరియు స్థానిక నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ఈ బోర్‌వెల్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చు తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బొట్ల అనిత, అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, జోగుల శ్రీదేవి, ఆకుల అశోక్ వర్ధన్, కొత్తకొండ పోషం, అవిడపు రాజబాబు, కుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



మంచిర్యాల, 30, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మంచిర్యాల గర్మిళ్ళ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అభినందించి నగదు బహుమతులు, సైకిళ్లు గురువారం అందజేశారు. పాఠశాల టాపర్‌గా నిలిచిన ఫాతిమాకు 10 వేల నగదును బహుమతి అందజేయగా, రెండో మరియు మూడో స్థానాల్లో నిలిచిన పూజిత, వైష్ణవికి సైకిళ్లు బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం అభినంద నీయమని అన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల తోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయన్నారు. ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవు తుందని, విద్యార్థులు ఇప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కస్తూరి నాగరాజు, బొట్ల అనిత, అమిరిశెట్టి రాజ్‌కుమార్, రంగ శ్రీశైలం, జోగుల శ్రీదేవి, ఆకుల అశోక్ వర్ధన్, కొత్తకొండ పోషం, అవిడపు రాజబాబు, కుమార్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ సింగరేణి హైస్కూల్‌కు 100 శాతం ఫలితాలు

### -- విద్యార్థుల ప్రతిభకు కిరీటం

### శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

మంచిర్యాల, 30 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):పదవ తరగతి ఫలితాలలో శ్రీరాంపూర్ సింగరేణి హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుస్తూ 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, శతశాతం ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అభినందించారు. బుధవారం విడుదలైన తెలంగాణ పదవ తరగతి వార్షిక ఫలితాలలో సింగరేణి వ్యాప్తంగా శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. గత విద్యాసంవత్సరం 2024-25లో 98 శాతం ఉత్తీర్ణత సాధించిన ఈ పాఠశాల, ఈసారి నూటికి నూరు శాతం ఫలితాలతో సింగరేణిలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. ఈ పాఠశాలకు చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగి కుమార్తె బి. శ్రీనిధి 559 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలవడంతో పాటు మండల స్థాయిలో మూడో స్థానాన్ని సాధించింది. అలాగే మహిదర్ 549 మార్కులతో రెండో స్థానంలో, నూరాన్ 526 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. మొత్తం 12 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. అత్యుత్తమ ఫలితాల సాధన సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించిన జీఎం మునిగంటి



శ్రీనివాస్, ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. వంద శాతం ఫలితాల సాధనలో కరస్పాండెంట్ ఎం. రాజేష్, హెడ్ మాస్టర్ బి. శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. సింగరేణి పరిధిలోని 9 పాఠశాలల్లో శ్రీరాంపూర్ హైస్కూల్ విద్యార్థులు చూపిన ప్రతిభ హర్షణీయమని అన్నారు. ఇక సింగరేణి కార్పొరేట్ జీఎం (ఎడ్యుకేషన్) వెంకటాచారి కూడా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించినట్లు హెడ్ మాస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, డీజీఎం (ఐఈడీ) రాజన్న, కరస్పాండెంట్ ఎం. రాజేష్, హెడ్ మాస్టర్ శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మే"డే" వేడుక పై ప్రత్యేక కథనం



మంచిర్యాలరూరల్ ఏప్రిల్30(ప్రజాజ్యోతి)ంకార్మికులు ప్రతి సంవత్సరం మే 1న జరుపుకునే ఇంటర్నేషనల్ వర్కర్స్ "డే అందరికి ఒక అసౌకర్యమైన ప్రశ్నను వేస్తుంది. మనం నిజంగా శ్రమను గౌరవిస్తున్నామా?లేక దాని ధరను మాత్రమే నిర్ణయిస్తున్నామా?అనేది అందరూ ఆలోచించాలి.

**--శ్రమ వర్సస్ మార్కెట్**

ఇప్పటి ఆర్థిక వ్యవస్థలో ప్రతి పనికి ఒక "మార్కెట్ విలువ" ఉంటుంది. కానీ శ్రమకు ఉన్న "మానవ విలువ" ఎక్కడ? ఒక నిర్మాణ కార్మికుడు రోజంతా ఎండలో కష్టపడితే---అతని కష్టాన్ని మార్కెట్‌లో కొలవడం సరైనదేనా పద్ధతా లేక అది మనం అంగీకరించిన ఒక సౌకర్యవాద ప్రమాణమా!

కనిపించని కార్మికులు మన రోజువారీ జీవితంలో చాలా సేవలు "అదృశ్యంగా" ఉంటాయి---స్వచ్ఛత కార్మికులు,డెలివరీ బాయ్స్,గృహ సహాయకులు. వీరు పని ఆపితేనే వారి విలువ మనకు తెలుస్తుంది. మే డే రోజున మనం వారిని ప్రశంసిస్తాం కానీ మిగిలిన రోజుల్లో?గౌరవం---మాటలలోనా వ్యవస్థలోనా, "కార్మికుడికి గౌరవం ఇవ్వాలి" అనేది అందరికీ తెలిసిన మాట. కానీ గౌరవం అంటే ఏమిటి? సరైన వేతనం, భద్రత,ఆరోగ్య సదుపాయాలు, పని-జీవిత సమతుల్యత---ఇవి లేకుండా గౌరవం కేవలం ఒక మాట మాత్రమే.

**--ఆటోమేషన్ భయం**

యంత్రాలు,ఎఐ,ఆటోమేషన్ పెరుగుతున్నాయి. ఇవి పనిని సులభతరం చేస్తున్నాయనే వాదన ఉంది. కానీ అదే సమయంలో,అనేక ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాయి. భవిష్యత్తులో కార్మికుడి పాత్ర ఏమవుతుంది?అతను అవసరం లేని వాడిగా మారిపోతాడా? లేక కొత్త నైపుణ్యాలతో ముందుకు వస్తాడా?బాధ్యత ఎవరిది?ప్రభుత్వం చట్టాలు చేస్తుంది. కంపెనీలు లాభాలు చూస్తాయి. వినియోగదారులు తక్కువ ధరలు కోరుకుంటారు. ఈ ముగ్గురి మధ్య కార్మికుడు ఎక్కడ నిలుస్తాడు? నిజానికి,బాధ్యత అందరిదీ. మనం చౌకగా వస్తువులు కోరుకున్నప్పుడు---దాని వెనుక ఉన్న శ్రమ విలువను తగ్గిస్తున్నామా అనే ప్రశ్న వేసుకోవాలి.

**--మే డే మార్పు దిశగా!**

మే డేను నిజంగా అర్థం చేసుకోవాలంటే, అది కేవలం చరిత్ర కాదు---ప్రస్తుతం తీసుకోవాల్సిన నిర్ణయం. న్యాయమైన వేతనం, సురక్షిత వాతావరణం, సమాన అవకాశాలు ఇవి "ఆదర్శాలు" కాదు, అవసరాలు. మే డే మనకు ఒక అసౌకర్యమైన నిజాన్ని చూపిస్తుంది. మన సమాజం శ్రమపై ఆధారపడుతోంది, కానీ శ్రమను పూర్తిగా గౌరవించడం లేదు. ఈ విరుద్ధతను సరిచేయడం మన చేతుల్లోనే ఉంది. "శ్రమను కొనుగోలు చేయవచ్చు---కానీ గౌరవాన్ని కాదు అనేది అందరూ గుర్తుంచుకావాలి".

# బీసీ మహిళల రిజర్వేషన్ల కోసం చైతన్యంతో ముందుకు రావాలి, మహిళా సమాజం ఆత్మగౌరవాన్ని కాపాడాలి

## తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది పేరం అలేఖ్య



**మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):** బీసీ మహిళల రిజర్వేషన్ల కోసం చైతన్యంతో ముందుకు రావాలి, మహిళా సమాజం ఆత్మగౌరవాన్ని కాపాడాలని తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది పేరం అలేఖ్య అన్నారు. బీసీ కులాల మహిళలు ప్రధాని నరేంద్ర మోడీ సభను బహిష్కరించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు న్యాయవాది పేరం అలేఖ్య పిలుపునిచ్చారు. ఆమె మాట్లాడుతూ, ఇటీవల ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశం నిర్వహించి మహిళా రిజర్వేషన్ బిల్లును సవరించి 2/3 మెజారిటీతో చట్టంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున బీజేపీ నాయకులు ప్రయత్నించినట్లు తెలిపారు. ఈ బిల్లు చట్టంగా మారితే దేశంలోని సుమారు 40 కోట్ల బీసీ కులాల మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లభించకుండా అన్యాయం జరిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలు ఈ బిల్లుకు పార్లమెంట్‌లో మద్దతు ఇవ్వకపోవడంతో అది అమలు కాలేదని పేర్కొన్నారు. అనంతరం బీజేపీ నాయకులు "మహిళా ఆక్రోశ్ యాత్ర" పేరిట ప్రతిపక్షాలపై కార్యక్రమాలు చేపట్టడం బీసీ మహిళలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న చర్యలుగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని బీసీ మహిళలకు అన్యాయం చేస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును అగ్రవర్ణ మహిళలకు అనుకూలంగా అమలు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మే 10 న తెలంగాణలో నిర్వహించనున్న సభకు మహిళలు హాజరుకాకుండా బహిష్కరించాలని కోరారు. సభలకు ప్రజలను తరలించేందుకు వాహనాలు ఏర్పాటు చేసి, ఒక్కొక్కరికి 300 చొప్పున డబ్బులు ఇస్తూ జనాన్ని సమీకరించడం రాజకీయ పార్టీలకు అలవాటైందని విమర్శించారు. అలాంటి ప్రలోభాలకు లోనై సభలకు హాజరవడం వల్ల బీసీ మహిళల హక్కులు దెబ్బతింటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళా విభాగం సీనియర్ నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహిళా విభాగం కన్వీనర్ పోతు విజయ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రక్షణకు విద్యుత్ సౌధ ముట్టడి జయప్రదం

**తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)**



**మంచిర్యాల, 30, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ రక్షణ కోసం నిర్వహించిన విద్యుత్ సౌధ ముట్టడి ఉద్యమం జయప్రదంగా సాగిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి గురువారం తెలిపారు. ఈ నెల 28న ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద నిర్వహించిన ముట్టడి కార్యక్రమం విజయవంతం కావడంలో భాగస్వాములైన కార్యకర్తలు, కార్మిక సోదరులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మరియు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సంస్థను "బంగారు కోడి"లా ఉపయోగించు కుంటూ, బొగ్గు సరఫరా మరియు విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన చెల్లింపులు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. ఈ బకాయిల కారణంగా సంస్థలో రక్షణ పరికరాలు, నిర్వహణ చర్యలు, విడిభాగాలు మరియు సంక్షేమ పథకాల కోసం నిధుల కొరత ఏర్పడి సంస్థ రోజు రోజుకీ బలహీనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి ల చెల్లింపులపై స్పందన రాకపోవడంతో ఎస్‌సీఈయూ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ సౌధ ముట్టడి చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులు మరియు సింగరేణి సీఎండీని కలిసి సమస్యలు వివరించామని చెప్పారు. నెలకు 200 కోట్ల చొప్పున బకాయిలను త్వరలో చెల్లిస్తామని జెన్‌కో సీఎండీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే సింగరేణి సీఎండీతో జరిగిన చర్చల్లో 150 మస్టర్ల నిబంధన ఎత్తివేత, కారుణ్య నియామకాల అమలు, మారుపేర్ల సమస్య పరిష్కారం, సొంతింటి పథకం అమలు వంటి అంశాలను ప్రస్తావించినట్లు తెలిపారు. పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ కోసం సంవత్సరానికి రూ.92 కోట్లు మాత్రమే అవసరమవుతుండగా, ఆ మేరకు బడ్జెట్ కేటాయించ కపోవడం విచారకరమని అన్నారు. సొంతింటి పథకం గురించి సీఎండీ సాను కూలంగా స్పందించి, ఈ విషయంపై మరింత చర్చించి ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అరెపల్లి రాజమౌళి, అధ్యక్షుడు వంగల శివరాం రెడ్డి, కార్యదర్శి మెండె శ్రీనివాస్, కోశాధికారి సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, తుమ్మల కృష్ణ రెడ్డి, కొమ్మ రమేష్, కర్ర తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వప్రసాద్ మాతృమూర్తికి నివాళి

**పెద్ద కర్మకు హాజరైన శ్యామ్ నాయక్**

**కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ ఇంచార్జి**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 30: (ప్రజా జ్యోతి)** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ మాతృమూర్తి ఇటీవల మరణించారు. గురువారం మంచిర్యాలలోని వారి నివాసంలో నిర్వహించిన పెద్ద కర్మ కార్యక్రమానికి ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ హాజరయ్యారు. శ్యామ్ నాయక్ స్వర్గీయ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విశ్వప్రసాద్‌ను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాతృమూర్తిని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ నాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## రాష్ట్ర భద్రతా సలహాదారుగా బి. శివధర్ రెడ్డి నియామకానికి అభినందనలు

**ఐఎన్టియుసి నాయకుల సన్మానం**



**మంచిర్యాల, 30,ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర భద్రతా సలహా దారుగా (స్టేట్ సెక్యూరిటీ అడ్వైసర్ – ఎస్ ఎస్ ఏ)గా నియమితులైన ఐపీఎస్ అధికారి బి. శివధర్ రెడ్డికి ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్‌గా, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నూతన రాష్ట్ర భద్రతా సలహాదారు బి. శివధర్ రెడ్డిని ఐ ఎన్ టి యు సి శ్రేణులతో కలిసి కలసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి శ్రేణులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, బి. శివధర్ రెడ్డి తన సేవా కాలంలో చట్టబద్ధంగా, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తూ అనేక సమస్యలను పరిష్కరించి ప్రజలతో పాటు ప్రభుత్వ మన్ననలు పొందిన అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన తోటి అధికారులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. రాష్ట్ర భద్రతా సలహాదారుగా బాధ్యతలు స్వీకరించిన బి. శివధర్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర భద్రత మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు ఎస్. నరసింహారెడ్డి, పి. ధర్మపురి, సి. త్యాగరాజన్, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి " మే" డే పై ప్రత్యేక కథనం

ప్రపంచ కార్మికుల ఐక్యత, హక్కుల సాధనకు ప్రతీకగా నిలిచిన మేడే

మేడే స్ఫూర్తి -- కార్మిక హక్కుల కోసం అమరుల త్యాగ గాథ

బొగ్గుగని కార్మికుల జేజేలు మధ్య ఘనంగా మేడే వేడుకలు

**మంచిర్యాల ,30,ఏప్రిల్ (ప్రజాజ్యోతి):**నేడే మేడే .. కార్మిక హక్కుల కోసం అమరుల త్యాగ గాథ. ప్రపంచ కార్మికుల ఐక్యత, హక్కుల సాధనకు ప్రతీకగా నిలిచిన మేడే (మే ,1) పండుగకు గొప్ప చరిత్ర ఉంది. 1886 మే 4న అమెరికాలోని చికాగో నగరంలోని హే మార్కెట్ వద్ద జరిగిన సంఘటన కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మలుపుగా నిలిచింది. ఎనిమిది గంటల పని దినం కోసం శాంతియుతంగా సమావేశమైన కార్మికులపై పోలీసులు దాడి చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆ సమయంలో జరిగిన బాంబు పేలుడు, అనంతరం పోలీసులు జరిపిన కాల్పుల్లో పలువురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు. ఈ ఘటనతో కార్మిక ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా మరింత ఉధృతమైంది. నిర్ధారిత ఆధారాలు లేకపోయినా పలువురు కార్మిక నాయకులకు మరణశిక్షలు విధించడం కార్మిక వర్గాన్ని కలచివేసింది. వారి త్యాగాలను స్మరించుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో మే 1ను కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారు. ఆ తరువాత ఎనిమిది గంటల పని విధానం, కార్మిక హక్కులు అనేక దేశాల్లో అమలులోకి వచ్చాయి.

**భారతదేశంలో మేడే -- అంబేడ్కర్ కృషి ఫలితం....................**

భారతదేశంలో కార్మిక హక్కుల సాధనలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కీలక పాత్ర పోషించారు. రోజుకు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలన్న ఆలోచనను ముందుకు తీసుకువచ్చారు. వారానికి 48 గంటల పని విధానం, సమాన పనికి సమాన వేతనం, కనీస వేతనాలు, కార్మిక భద్రత, ప్రసూతి ప్రయోజనాలు, ఈఎస్ఐ వంటి పలు చట్టాల రూపకల్పనలో ఆయన కృషి విశేషం. 1923లోనే సింగారవేలర్ మేడే ఉత్సవాన్ని భారత్‌లో ప్రారంభించగా, అనంతరం కార్మిక ఉద్యమాలు బలపడుతూ వచ్చాయి. అంబేడ్కర్ నేతృత్వంలో జరిగిన కార్మిక సదస్సులు, చట్టపరమైన మార్పులు దేశంలోని కార్మికులకు న్యాయం చేశాయి.




**దేశ వ్యాప్తంగా బొగ్గుగని కార్మికుల సంబరాలు -- జేజేలు, జెండాలతో ఉత్సాహం...............**

మేడే సందర్భంగా బొగ్గుగనుల ప్రాంతాల్లో ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తుంది . నేడు ఉదయం నుంచే గనుల వద్ద కార్మికులు ఎర్ర జెండాలను చేతబట్టి ర్యాలీలతో "కార్మికుల ఐక్యతే మా బలం", "ఎనిమిది గంటల పని -- మా హక్కు" వంటి నినాదాలతో గనుల ప్రాంతాలు మార్మోగుతాయి . బొగ్గుగని కార్మికులు తమ కష్టజీవితాన్ని గౌరవంగా భావిస్తూ, మేడేను తమ పండుగగా జరుపుకుంటారు. గనుల నుంచి బయటకు వచ్చిన కార్మికులు సమూహాలుగా చేరి జేజేలు కొడుతూ, పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు అలాగే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సభలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, అమర వీరులకు నివాళులు అర్పించడం ఆనవాయితీ .

**కార్మికుల ఐక్యతే భవిష్యత్తు.....**

ప్రస్తుత కాలంలో కూడా కార్మికుల సమస్యలు పూర్తిగా తొలగిపోలేదు. అసంఘటిత రంగ కార్మికులు ఇంకా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో మేడే సందేశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. కార్మికుల ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం కొనసాగాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు . చికాగో అమర వీరుల త్యాగం నుంచి అంబేడ్కర్ చట్టాల వరకు సాగిన ఈ ప్రయాణం కార్మికుల గౌరవానికి ప్రతీక. బొగ్గుగని కార్మికుల జేజేలు, ఎర్రజెండాల మధ్య మేడే వేడుకలు ఈ స్ఫూర్తిని మరింత బలపరుస్తున్నాయి."కార్మికుల ఐక్యతే విజయానికి మార్గం" -- ఇదే మేడే సందేశం.

## పదవీ విరమణ పొందిన జేఎంవోకు ఆత్మీయ ఘన సన్మానం

**మంచిర్యాల, 30 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లోని ఆర్కే న్యూటెక్ గనిలో జూనియర్ మైనింగ్ అధికారి కరుణాకర్ రాజు పదవీ విరమణ కార్యక్రమాన్ని గురువారం గని ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గని అధికారులు మాట్లాడుతూ, కరుణాకర్ రాజు సుదీర్ఘ సేవలు, అనుభవం నేటి ఉద్యోగులకు ఆదర్శ ప్రాయమని కొనియాడారు.జూనియర్ మైనింగ్ షార్ట్ ఫైరర్‌గా సేవలను ప్రారంభించిన ఆయన, 37 సంవత్సరాలు 2 నెలల పాటు విశిష్ట సేవలు అందించి, జూనియర్ మైనింగ్ ఆఫీసర్‌గా ఎగ్జిక్యూటివ్ హోదాలో పదవీ విరమణ పొందడం గర్వకారణమని తెలిపారు. తన సేవా కాలంలో సంస్థ అభివృద్ధికి చేసిన కృషిని ప్రత్యేకంగా ప్రశంసించారు.పదవీ విరమణ పొందిన కనకరాజును గ్రూప్ ఏజెంట్ కె. రాజేందర్, ఎస్టేట్ డీజీఎం ఈ. స్వామిరాజు, గని మేనేజర్ కె. శ్రీనివాసు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు



చేసుకుంటూ సత్కరించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ అధికారి కొట్టె రమేష్, సంక్షేమ అధికారి పాల్ సృజన్, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, ఇంజనీర్ కృష్ణ, టిబిజికేఎస్ ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి, ఐఎన్టీయూసీ కేంద్ర నాయకుడు గరిగె స్వామి తదితరులు, అధికారులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి "కథనానికి స్పందించిన సూపర్వైజర్



**మంచిర్యాలరూరల్ ఏప్రిల్30 (ప్రజాజ్యోతి)** మంచిర్యాల కార్పొరేషన్ స్పెషల్ డ్రైవ్ పై ఈ నెల 22 న ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురితమైన "స్పెషల్ డ్రైవ్ అంతా ఉత్సవ మేనా?" అనే కథనానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సూపర్వైజర్ స్పందించారు.మున్సిపల్ కార్పొరేషన్ సూపర్వైజర్ కుమారస్వామి ఆధ్వర్యంలో 60 డివిజన్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈసందర్భంగా మురికి కాలువలను శుభ్రపరిచి,చెత్త చెదరాన్ని తొలగించినట్లు వివరించారు.ప్రజాసమస్యలను అధికారుల దృష్టికి తీసుకరావడం లో" ప్రజాజ్యోతి "పత్రిక ముందుది అని కొనియాడారు.

## మండలంలో రికార్డులు బద్దలు కొట్టిన పోలంపల్లి విద్యార్థులు

పర్ల్ ఆఫ్ ఇండియా హై స్కూల్‌కు ఘన కీర్తి

-- 100 శాతం ఫలితాలతో విద్యా వెలుగులు




**జైపూర్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** భీమారం మండలంలోని పోలం పల్లి గ్రామం విద్యా రంగంలో మరోసారి తన సత్తా చాటుకుంది. గ్రామానికి చెందిన పర్ల్ ఆఫ్ ఇండియా హై స్కూల్ విద్యార్థులు ఎస్సెస్సీ మార్చి 2026 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మండలంలోనే రికార్డులు బద్దలు కొట్టారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఈ స్థాయిలో విజయాలు సాధించడం స్థానికంగా గర్వకారణంగా మారింది.ఈ ఫలితాల్లో బైరపాక సంజన, నరిజె ఆస్రితలు ఇద్దరూ 600లో 554 మార్కులు సాధించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు.వీరి ప్రతిభ పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది.అలాగే సుందిళ్ల ఉమామహేశ్వరి 550 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించుకోగా, నెరళ్ల రిషిత 538 మార్కులతో మెరుగైన ఫలితాలు సాధించింది. ఈ విద్యార్థుల విజయాలు వారి కృషి పట్టుదల సమయపాలనకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రత్యేకంగా ఈ ఏడాది పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడం పాఠశాల బోధనా ప్రమాణాలను ప్రతిబింబిస్తోంది. గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో పాఠశాల కీలక పాత్ర పోషిస్తోంది.ఈ విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి అమోఘం. ప్రతి విద్యార్థిని వ్యక్తిగతంగా దృష్టిలో ఉంచుకుని బోధన చేయడం, ప్రత్యేక తరగతులు నిర్వహించడం, పరీక్షలకు సమగ్రంగా సిద్ధం చేయడం వంటి అంశాలు ఈ ఫలితాలకు కారణమయ్యాయి. తల్లిదండ్రుల సహకారం కూడా విద్యార్థుల విజయాల్లో ముఖ్య పాత్ర పోషించింది.విద్యార్థుల ఈ అద్భుత విజయంపై పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారికి సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, పాఠశాల మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ ఫలితాలతో పోలంపల్లి గ్రామం విద్యా రంగంలో ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. గ్రామీణ విద్యార్థులు సరైన మార్గదర్శకత్వం, కృషి ఉంటే ఏ స్థాయిలోనైనా విజయం సాధించగలరని మరోసారి నిరూపితమైంది.

# స్వీయ గణనతో జనగణన వేగవంతం

**కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 30 ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** జనగణన--2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ద్వారా కార్యక్రమం వేగవంతం అవుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణనను రెండు విడతలుగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన, రెండో విడతలో జనగణన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. డిజిటల్ సాంకేతికతతో నాణ్యమైన, స్పష్టమైన జాబితా సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26 నుంచి మే 10 వరకు నిర్వహించే స్వీయ గణన ప్రక్రియ ద్వారా జనగణన వేగవంతం అవుతుందని చెప్పారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, స్వయం సహాయక సంఘాలు కలిసి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై విస్తృత ప్రచారం చేపట్టాలని, అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు జనాభా ఆధారంగా అమలవుతున్నందున ఖచ్చితమైన వివరాలు ఇవ్వాలని ప్రజలను కోరారు. మే 10 వరకు ఆన్‌లైన్‌లో ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ వినియోగించాలని సూచించారు. ఇండ్ల గణనకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి రివ్యూ చేసుకోవాలని తెలిపారు. అనంతరం మే 11 నుండి ఇంటికి వచ్చే ఎన్యుమ రేటర్‌కు రిఫరెన్స్ నంబర్ అందించాలని, అవసరమైతే సవరణలు చేయించు కోవచ్చని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో గణన పనులు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం పరిశీలన అంతకుముందు హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సుమన్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వేసవిలో వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా ఆశా, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంస్థ మనుగడే లక్ష్యంగా నిర్దేశిత లక్ష్య సాధనకు కలిసికట్టుగా కృషి చేయాలి

**రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై దృష్టి**

**ఏరియా జి.ఎం మునిగంటి శ్రీనివాస్ పిలుపు**

**ఆర్కే-5లో అధికారులు, సేఫ్టీ కమిటీ, మైన్ కమిటీ సమీక్షా సమావేశం**



**మంచిర్యాల, 30, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ మనుగడే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుపై దృష్టి సారించాలని సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5 భూగర్భ గనిలో గురువారం నిర్వహించిన అధికారులు, సేఫ్టీ కమిటీ, మైన్ కమిటీ, మైనింగ్ స్టాఫ్, సూపర్వైజర్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్కే-5 గనిలో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనే లక్ష్యంగా క్షేత్రస్థాయి సమీక్ష సమావేశంను నిర్వహించారు. సమావేశంలో గత ఆర్థిక సంవత్సరం పనితీరును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డీజీఎం (ఐఈడీ) రాజన్న వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ఉద్యోగుల వినియోగం, యంత్రాల వినియోగం, ఇతర లోటుపాట్లు వంటి అంశాలను సమగ్రంగా వివరించారు. గత అనుభవాలను బేరీజు వేసుకుని ఈసారి అనుసరించాల్సిన వ్యూహాలపై సమీక్ష నిర్వహించారు. ఉత్పత్తి, ఉత్పాదకత, యంత్రాల వినియోగం, పరికరాల వినియోగంలో ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. గత ఏడాది లక్ష్యాన్ని పూర్తిగా చేరుకోలేక పోయామని, ఈసారి మొదటి రోజు నుంచే వంద శాతం లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ గని కొద్దిపాటి తేడాతో లక్ష్యానికి దూరమైనప్పటికీ, చివరి నెలలో 105 శాతం సాధించడం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి నెల ఏప్రిల్‌లోనే 103 శాతం సాధించడం శుభ సూచక మన్నారు. నిర్దేశిత లక్ష్య సాధన ద్వారానే సంస్థ మనుగడ సాధ్యమని, భూగర్భ గనులే ఉద్యోగుల ఉపాధికి మూలాధారమని తెలిపారు. గనుల్లో ఉత్పత్తి పెంపుతోపాటు ఆయా గనుల జీవితకాలాన్ని పెంచడం కూడా ముఖ్యమని తెలిపారు. యంత్రాలను నిర్దిష్ట సమయాల్లో సమర్థవంతంగా వినియోగించి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైద, గ్రూప్ ఇంజనీర్ భట్టాచార్య, డీజీఎం (ఐఈడీ) రాజన్న, సేఫ్టీ ఆఫీసర్ శివయ్య, పిట్ సెక్రటరీ నర్సింగ్ రావ్, అసిస్టెంట్ మేనేజర్లు, అండర్ మేనేజర్లు, మైనింగ్ స్టాఫ్, సూపర్వైజర్లు, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 30, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మే 1వ తేదీన జిల్లాలో కార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మే డే సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో మే 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు కార్మికులు, అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా, ఈ నెల 2 నుంచి 10 వరకు జిల్లాలోని మండలాల్లో నిర్వహించనున్న వివిధ కార్యక్రమాలను కార్మికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు వసతుల కల్పనపై దృష్టి

**విద్యాశాఖ కార్యదర్శి మొగితా రాణ ఆదేశాలు**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి మొగితా రాణ ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, అకాడమిక్ ప్యానెల్ సందర్శనలు, ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో సదుపాయాల ఏర్పాటు, ఆధార్/అపార్ యూ-డైస్ నవీకరణ, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల పురోగతిపై సమీక్షించారు. అలాగే ఎస్ఎస్సీ, ఇంటర్‌లో అనుతీర్ణులైన విద్యార్థులకు కోచింగ్ ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ హరిత, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డబ్ల్యుఐడీసీ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 88 ప్రీ-ప్రైమరీ పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. వాటిలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాలల్లో 10వ తరగతి, ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల కోసం కోచింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మే 11 నుంచి విద్యాశాఖ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం, మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు కోచింగ్, సర్పంచ్‌లు, కౌన్సిలర్లతో వర్క్‌షాప్‌లు, 'జయ శంకర్ బడి బాట' కార్యక్రమాలను చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# సమ్మర్ కోచింగ్ క్యాంపుల గోడ పత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 30, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా యువజన మరియు క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులు2026 కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో వివిధ క్రీడల శిక్షణ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు.రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మార్గదర్శకాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమాలు ఏప్రిల్ 24, 2026 నుంచి జూన్ 7, 2026 వరకు కొనసాగనున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారి వెల్లడించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాల వివరాలను అధికారులు వెల్లడించారు. మంచిర్యాల ఋూా గ్రౌండ్‌లో అథ్లెటిక్స్‌కు శ్రీధర్ (9866943241), బాక్సింగ్‌కు చి. రాజేష్ (9963539234), బాస్కెట్‌బాల్‌కు శ్రీనివాస్ (9603529603), ఫుట్‌బాల్‌కు కృష్ణ (9700071606), వాలీబాల్‌కు అందీప్/జి. శ్రీనివాస్ (7675875 234), కరాటేకు నాగలక్ష్మి (9949627059), కబడ్డీకి కిషన్ (905 2490074) కోచ్‌లుగా వ్యవహరిస్తున్నారు. జైపూర్‌లో కరాటేకు శివ మహేష్ (9652508672), మంచిర్యాల హైటెక్ సిటీ క్లబ్‌లో బ్యాడ్మింటన్‌కు పి. సుధాకర్ (9849505695), చెన్నూర్ ఋూా గ్రౌండ్‌లో అథ్లెటిక్స్‌కు జె. సంతోష్ (6302254332), ఉషోదయ హై స్కూల్‌లో ఫుట్‌బాల్‌కు బి. అఖిల్ కుమార్ (6301236269) శిక్షణ అందిస్తున్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో వేమనపల్లి (నీల్వాయి)లో అథ్లెటిక్స్, ఖో-ఖోకు డి. మల్లేష్ (9989257922),



కాసిపేట (సోమగూడెం)లో ఫుట్‌బాల్‌కు చెంద్ర శేఖర్ (9000287709), హాజీపూర్ (దోనబండ)లో ఫుట్‌బాల్‌కు సుమ బిందు (8501872015), కాసిపేట (ధర్మారావుపేట)లో కరాటేకు వి. రవి (9440875282), దండేపల్లి (యెల్లారం)లో హ్యాండ్‌బాల్‌కు ఎస్. సౌందర్య (7680934754), చెన్నూర్ (ఆస్నాద్)లో వాలీబాల్‌కు డి. మనోహర్ (6303211276), బెల్లంపల్లి (తల్లగురిజాల)లో తైక్వాండోకు బి. రాజేష్ (9949016997), బెల్లంపల్లి (బత్వాన్‌పల్లి)లో వాలీబాల్‌కు చి. రమేష్ (8328643399), వేమనపల్లి (మల్కపేట్)లో కబడ్డీకి రాజబాబు (6302712464), నెన్నెల (లంబాడి తండా)లో కబడ్డీకి మధు (9502605292) కోచ్‌లుగా ఉన్నారు. జిల్లాలోని విద్యార్థులు, యువత ఈ ఉచిత శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో చేరి శిక్షణ పొందాలని జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి సూచించారు.

# మే 10 వరకు స్వీయ గణన చేసుకోండి

## కలెక్టర్ హరిత పిలుపు

## మే 11 నుంచి ఇంటింటి జనగణన

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** జనాభా గణన 2027 మొదటి విడతలో భాగంగా మే 10 వరకు పౌరులు స్వీయ గణన ద్వారా తమ ఇంటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత కోరారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.



**ఇంటింటికీ ఎన్యుమరేటర్లు**

'మన జనగణన-మన అభివృద్ధి'లో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల గణన చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తారన్నారు. ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు స్వీయ గణన ద్వారా 33 అంశాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, తర్వాత ఎన్యుమరేటర్లు వాటిని పరిశీలిస్తారని వివరించారు. జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్‌వైజర్లను నియమించామని, 1,689 హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లను గుర్తించామని పేర్కొన్నారు.

**కూలీలకు ఉదయం 10 వరకే పని**

ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయం 10 గంటలలోగా పనులు ముగించుకోవాలని సూచించారు.

**నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం**

ఖరీఫ్ సీజన్ దృష్ట్యా రైతులు నకిలీ పత్తి విత్తనాలు, మందులు కొనవద్దని కలెక్టర్ హెచ్చరించారు. అనుమతి లేని విత్తనాలు, మందులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్ రశీదులు తీసుకోవాలని, ఫర్టిలైజర్ షాపుల వాళుమందులు కొనాలని ఒత్తిడి చేయవద్దని ఆదేశించారు.

**ధాన్యం కొనుగోలుకు 34 కేంద్రాలు**

యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 34 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, నీడ, వెలుతురు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఎ గ్రేడ్ ధాన్యానికి రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 మద్దతు ధర ఉందని, సన్నరకం వరికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని పేర్కొన్నారు. కొనుగోలు, రైస్ మిల్లులకు తరలింపు పూర్తిగా డిజిటల్ యాప్ ద్వారా జరుగుతుందన్నారు.

**పెట్రోల్ కొరత లేదు**

జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, డిమాండ్‌కు తగిన సరఫరా ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. పుకార్లు నమ్మవద్దని కోరారు. జనగణన విజయవంతానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, సీపీఓ వాసుదేవరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, డీపీఆర్వో సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## హార్టికల్చర్ నర్సరీ పునఃప్రారంభం



**జైపూర్, ఏప్రిల్ 30:ప్రజా జ్యోతి** జైపూర్ మండల కేంద్రంలోని హార్టికల్చర్ నర్సరీ గురువారం తిరిగి ప్రారంభమైంది.గతంలో ప్రభుత్వం హార్టికల్చర్ శాఖ ఆధ్వర్యంలో ఈ నర్సరీని ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించింది. అయితే దాదాపు పది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురవడంతో నర్సరీ కార్యకలాపాలు నిలిచిపోయాయి.ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించారు. దీంతో నర్సరీ పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా 25 వేల మొక్కల పెంపకానికి స్థానిక సర్పంచ్ కూన భాస్కర్ పనులను ప్రారంభించారు. నర్సరీ పునఃప్రారంభంతో స్థానికులకు తిరిగి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్,వార్డ్ సభ్యులు కళ్యాణం సతీష్,కాంగ్రెస్ నాయకులు అంబల్ల రవి,అంబల్ల సంపత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,ఇరిగిరాల లింగయ్య,మనోహర్, మనుబోతుల సమ్మయ్య, బిస్కుల రవి,హార్టికల్చర్ అధికారి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని ప్రదేశంలో శ్రమ జీవులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కె హరిత



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** కొమరం భీం జిల్లాలో గల ఉపాధి హామీ శ్రమజీవులకు పని ప్రదేశంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు రెబ్బెన మండలంలోని ఇంద్రానగర్ గ్రామపంచాయతీ శివారులో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ కె హరిత సందర్శించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో పనిచేసే ఉపాధి హామీ కూలీలకు చల్లని తాగునీరు నీడ. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పని ప్రదేశంలో ఎండ తీవ్రత రక్షణ చర్యలు చేపడుతూ ఎక్కువమంది శ్రమజీవులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి ఉపాధి కార్మికునికి వంద రోజులు పని కల్పించే విధంగా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# శ్రమశక్తి అవార్డు గ్రహీతగా జెట్టి శంకర్‌రావు

**నాలుగు దశాబ్దాల కార్మిక సేవలకు రాష్ట్ర ప్రభుత్వ గౌరవం**

**మంచిర్యాల, 30, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**సింగరేణి కార్మిక ఉద్యమంలో నాలుగు దశాబ్దాలుగా విశేష సేవలందించిన సీనియర్ కార్మిక నాయకుడు జెట్టి శంకర్‌రావుకు మేడే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక శ్రమశక్తి అవార్డు -- 2026 ను ప్రకటించింది. ఈ అవార్డునేడు అనగా మే 1న ఉదయం 9:30 గంటలకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు.

**జెట్టి శంకర్రావు కార్మిక చిత్రంలో చేసిన సేవలు.....!!**

జెట్టి శంకర్‌రావు ప్రస్తుతం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడిగా, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1985లో సింగరేణి సంస్థలో ఎలక్ట్రిషియన్‌గా చేరిన ఆయన, అదే సంవత్సరం నుంచి ఐఎన్టీయూసీ యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటూ కార్మిక హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. పిట్ సెక్రటరీ స్థాయి నుండి ప్రారంభమైన ఆయన ప్రస్థానం ఏరియా సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్, కేంద్ర ఉపాధ్యక్షుడు, జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎదిగి, అగ్రిమెంట్ కమిటీ (ఎయిట్ మెన్) సభ్యుడిగా కూడా కీలక బాధ్యతలు నిర్వహించారు.విద్యార్థి దశలోనే ఎన్ఎస్‌యూఐలో చేరి, అనంతరం యూత్ కాంగ్రెస్, సేవాదళ్ ద్వారా కాంగ్రెస్ పార్టీలో సేవలందించిన శంకర్‌రావు, 1995లో నస్పూర్ ఎంపీటీసీగా ఎన్నికై ప్రజా సేవలో తనదైన ముద్ర వేశారు. నస్పూర్‌లో ఐఎన్టీయూసీ కార్యాలయం, యువత కోసం వ్యాయామ శాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. సింగరేణి ఉద్యోగిగా అనేక మంది అప్రెంటీస్‌లకు ట్రైనింగ్ ఇచ్చి, వారిని నైపుణ్యంతో కూడిన ఉద్యోగులుగా తీర్చిదిద్దిన సేవలు ఆయన ప్రత్యేకతగా నిలిచాయి.బెల్లంపల్లిలో 14, ఏప్రిల్,1967న జెట్టి సీతారామ స్వామి, విజయలక్ష్మి దంపతులకు జన్మించిన శంకర్‌రావు, సీఎస్ఐ బెల్లంపల్లి పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసి, వరంగల్‌లో ఐటీఐ చదివారు. 1987లో పద్మలతతో వివాహం జరిగింది. కుటుంబ పరంగా కూడా






ఆయనకు బలమైన మద్దతు లభించింది.కాంగ్రెస్ పార్టీ, ఐఎన్టీయూసీ యూనియన్‌లో 40 ఏళ్లుగా నిస్వార్థ సేవలు అందించి నందుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.

**ప్రభుత్వానికి, సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపిన శంకర్రావు......**

తనను ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి శంకర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు, మంచిర్యాల జిల్లా మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి. సంజీవ రెడ్డి, సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ సహా పలువురు నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన కుటుంబ సభ్యులు, సహచర నాయకులు, సింగరేణి ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, మే 1న జరిగే అవార్డు ప్రదానోత్సవానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు.కార్మిక హక్కుల పరిరక్షణలో నాలుగు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేసిన జెట్టి శంకర్‌రావు ఈ అవార్డుతో మరింత ప్రేరణ పొందుతూ, భవిష్యత్తులో కూడా కార్మికుల సంక్షేమానికి కృషి కొనసాగిస్తానని తెలిపారు.

# దేశంలోనే తొలి ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్ మంచిర్యాలకు

# మత్స్య సంపద అభివృద్ధికి విస్తృత అవకాశాలు

**చేపల విత్తన ఉత్పత్తి కేంద్రంగా అభివృద్ధి**

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**

**మంచిర్యాల, 30, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**దేశంలోనే మొట్టమొదటి ఇంటర్నేషనల్ ఫిష్ పాండ్ మంచిర్యాలకు లభించిందని, దీని ద్వారా మత్స్య సంపద అభివృద్ధికి విస్తృత అవకా శాలు ఉన్నాయని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. చేపల విత్తన ఉత్పత్తిని కూడా ఇక్కడే నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మంచిర్యాలలో ఎమ్మెల్యే నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలు తెలిపారు రాష్ట్రంలోని వివిధ చెరువులకు అవసరమైన మత్స్య విత్తనాలను ఈ కేంద్రం నుంచే సరఫరా చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆమోదం తెలిపాయని తెలిపారు.దండేపల్లి మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని రూ.70 కోట్ల వ్యయంతో రెండవ అన్నవరంగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. పుష్కరాల కంటే ముందుగానే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. గూడెం పైప్‌లైన్ మరమ్మత్తులు పూర్తిచేసి, నీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు.పుష్కరాల సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని విశ్వనాథ ఆలయాన్ని 10



కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా అయినా ప్రారంభించా మని, ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.ఇంటర్నేష నల్ ఫిష్ పాండ్, గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం, విశ్వనాథ ఆలయ అభివృద్ధికి నిధులుమంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రుల బృందానికి ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ కమీషనర్ ఆకస్మిక బదిలీ

**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురు వారం జరిగిన కమి షనర్ బదిలీలలో భాగంగా మున్సిపల్ ఎన్నికల్లో వేములవాడ మున్సిపాలిటీ నుండి మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ జీ.అన్వేష్ బదిలీ మంచిర్యాలకు వచ్చారు. గురువారం జరిగిన బదిలీలో జీ.అన్వేష్‌ను వేములవాడ మున్సిపాలిటీకి



కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే అకస్మాత్తుగా బదిలీ చేయడం పలు అనుమా నాలకు తావిస్తోంది.ఎన్నికల సమయంలో అధికారులు తటస్థంగా వ్యవహరించేలా తరచుగా బదిలీలు చేయడం సాధారణమే అయినప్పటికీ, ఇంత తక్కువ కాలంలో మార్పు జరగడం చర్చకు దారితీసింది.ఆదిలాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.రాజును మంచిర్యాల మున్సిపల్ కార్పొరే షన్ కమిషనర్‌గా మున్సిపాలిటీ శాఖ జాయింట్ డైరెక్టర్ నియమిం చారు.పరిపాలనా అనుభవం దృష్ట్యా ఈ మార్పు చేపట్టినట్లు అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి మరో కీలక ముందడుగు




**మంచిర్యాల, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి):**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగుల సంక్షేమానికి మరో కీలక ముందడుగు పడింది. సంస్థ కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు తో కీలక ఒప్పందం కుదిరింది.ఈ ఒప్పందం ప్రకారం, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో శాలరీ ఖాతాలు కలిగిన సింగరేణి ఉద్యోగులకు ప్రత్యేక బీమా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రమాద బీమా కింద 1.20 కోట్లు, సహజ మరణ బీమా (టర్మ్ ఇన్సూరెన్స్) కింద 10 లక్షల వరకు భద్రత కల్పించనున్నారు.సింగరేణి సీ ఎం డీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి మార్గదర్శకత్వంలో, డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవతో ఈ ఒప్పందం అమలులోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జీ ఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సీ ఎస్ ఆర్ జి.వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడం సంస్థ ముఖ్య లక్ష్యమన్నారు.ఒప్పంద పత్రాలపై సింగరేణి మరియు బ్యాంకు ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ రీజనల్ మేనేజర్ రిషికేశ్ రంజన్ కుమార్, సింగరేణి జీ ఎం లు కవితా నాయుడు, ఏ జే ఎం మురళీధర్ రావు, ఎన్. చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి మండల కేంద్రానికి ఆర్టీసీ సేవలు అందించాలి



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి** కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల కేంద్రానికి గతంలో ప్రత్యేక ఆర్టీసీ సర్వీస్ అందించగా నేడు మండల కేంద్రానికి ప్రత్యేక బస్సు సౌకర్యం లేకపోవడం మండల ప్రయాణికులకు మండల కేంద్రం మీదుగా వెళ్లే రాజుర చంద్రాపూర్ మండల కేంద్రంలో గల గ్రామపంచాయతీ కనర్గాం చౌపను గూడా గ్రామాలకు వెళ్లే బస్సులు మండలం మీదుగా వెళ్లే మహారాష్ట్ర కు వెళ్లే బస్సులనే ఆశ్రయించాల్సిన పరిస్థితి గతంలో వాంకిడి మండల కేంద్రానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు గంటకు ఒక సర్వీస్ నడిచే ఆర్టీసీ సేవలు ఈరోజు లేకపోవడం ప్రయాణికులకు తప్పని తిప్పలు ఆర్టీసీ యంత్రాంగం మండల కేంద్రానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సేవలు అందించాలని కోరిన స్థానికులు

# ఆశ్రమ గిరిజన పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు**



**ఉట్నూర్, ఏప్రిల్ 30 (ప్రజాజ్యోతి )**ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఆశ్రమ గిరిజన పాఠశాలలు అత్యుత్తమ ఫలితాలను సాధించడం గర్వకారణమనిఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు అన్నారు. గురువారం పిఓ మంద మకరంద కు తన ఛాంబర్ లో గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ జాదవ్, ఏజెన్సీ విద్యాశాఖ అధికారి గోడం చందన్, అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పిఓ కు పుష్పగుచ్ఛని అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సమావేశ మందిరంలో అధికారులతో పిఓ మాట్లాడుతూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు.గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇది ప్రతిఫలమని ఆయన అన్నారు. ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలుసాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల ప్రోత్సాహం ముఖ్యమని ఆయన తెలిపారు.ఇంకా మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో కూడా ఆశ్రమ పాఠశాలలు ఇదే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిడి అంబాజీ జాదవ్, ఏజెన్సీ డిఈఓ గోడం చందన్, జిల్లా క్రీడల అధికారి పార్థసారథి అధికారులు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఆడే గజేందర్



**నేరడిగొండ, ఏప్రిల్ 30( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామంలో నిర్వహించిన వివాహ వేడుకకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరయ్యారు. గ్రామానికి చెందిన ఆడే మనోజ్ కుమార్తె వివాహం గురువారం వారి స్వగ్రామంలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ వేదికపై నూతన వధూవరులను ఆశీర్వదించిన గజేందర్, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు ముచ్చటించిన ఆయన, పెళ్లి వేడుకలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆడే గజేందర్ వెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు







**నేరడిగొండ, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** :మండలంలోని కుమారి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జెడ్పిహెచ్ఎస్) విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి వార్తల్లో నిలిచారు. ఈ పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి, ప్రభుత్వ పాఠశాలల సత్తాను చాటారు. ప్రకటించిన ఫలితాల్లో విద్యార్థినులు అత్యుత్తమ మార్కులతో పైచేయి సాధించారు: ఆకుల చైత్ర547 మార్కులతో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఎస్. అర్చన 540 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది.,టి. గంగోత్రి: 538 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది.

**సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధుల అభినందనలు:**

పాఠశాల సాధించిన ఈ అద్భుత విజయంపై గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు.వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయ బృందానికి వారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.

# నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**-ఎంపీడీవో ఎల్ రమేష్**



**బోథ్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీడీవో ఎల్ రమేష్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని నక్కలవాడ, లక్ష్మీపూర్ గ్రామాలలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పనులకు వీలైనంత తొందరగా ఉదయమే హాజరు కావాలని, వడదెబ్బ తగలకుండా వ్యక్తిగత జాగ్రత్తలు ప్రతి ఒక్కరు పాటించాలని కూలీలకు సూచించారు. అలాగే ఏప్రిల్ 14 లోపు కూలీల వేతనాలు మంజూరు అయినట్లుగా పేర్కొన్నారు. కావున కూలీలు వచ్చే నాలుగు ఐదు వారాలు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకుంటూ, తప్పనిసరిగా పనికి రావాలని కోరినట్లుగా తెలిపారు. ముఖ్యంగా త్రాగునీరు తదితర సౌకర్యాలు పనిప్రదేశంలో ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ని ఆదేశించడం జరిగింది.అనంతరం గ్రామంలో త్రాగునీరు, మిషన్ భగీరథ నీరు సరఫరాను పరిశీలిస్తూ త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి కి పలు సూచనలు. గ్రామంలో ప్రతి ఒక్కరు నీటి వృధా చేయకుండా దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఆ పరంగా కృషి చేయాలని గ్రామస్తులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జగదేరావు ఈసీ మధుకర్ , టి ఏ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# రసాయనాలను తగ్గిద్దాం.. సేంద్రియ సాగుకు జై కొడదాం



**బోథ్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)** రసాయన ఎరువులను అధిక మోతాదులో వాడకుండా సేంద్రీయ పద్ధతిలో సాగు ఎంతో మేలని ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ధన్నూర్ బి గ్రామ రైతువేదిక లో గురువారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ వానాకాలం పంటలైన పత్తి, సోయా, మొక్కజొన్న పంటల యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అధిక యూరియా వాడకుండా పంటలకు అవసరం మేరకు మాత్రమే రసయనిక ఏరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలని పంట మార్పిడి, పాటించడంతోపాటుగా సేంద్రియ వ్యవసాయం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి. యల్ రవితేజ, ఏ ఈ ఓ, సంతోష్. హెచ్ ఈ ఓ, భూమయ్య రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసిన ఖానాపూర్ నాయకులు



ఖానాపూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి ) నిర్మల్ జిల్లాకు ఇటీవల నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన భవేష్ మిశ్రా ని కలెక్టర్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా నిర్మల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు కౌన్సిలర్ రాజుర సత్యం, కౌన్సిలర్ నిమ్మల రమేష్, నాయకులు జమల్ ఖురేషి,తూము చరణ్, శ్రీపాద శేషాద్రి లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ని శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు

## స్థానిక వనరులతో విభిన్న మై న గిరిజన యువతకుస్వయం ఉపాధి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)గిరిజన ప్రాంతాల్లో లభ్యమ య్యే సహజ వనరులను స ద్వినియోగం చేసుకోవడం ద్వారానే గిరిజనుల ఆర్థికా భివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. గురువారం నార్నూర్ మం డలంలోని నడ్డంగూడ గ్రామం లో గిరిజన కళాకారుల కోసం ఏర్పాటు చేసిన 'కళాత్మక వె దురు వస్తువుల తయారీ' శిక్ష ణ కార్యక్రమానికి ఆయన ము ఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక వనరులతో విభిన్నమైన ఆకర్ష ణీయమైన కళాఖండాలను తయారు చేయడం ద్వారా గిరిజన యువతకు స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. వెదురు వస్తువుల తయారీలో నైపుణ్యం సాధించ డం ద్వారా గిరిజన కళాకారులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజనులు కేవలం సాంప్ర దాయ బుట్టల తయారీకే పరి మితం కాకుండా, ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఆధునిక గృహాలం కరణ వస్తువులు, ఫర్నిచర్ను తయారు చేయాలని సూచిం చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిం చేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అం దిస్తామని, తద్వారా ప్రతి ఒక్కరూ నెలకు గౌరవప్రదమైన ఆదాయాన్ని పొందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నార్నూర్ మండల అడ్వైజరీ బ్లాక్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్ష ణలో భాగంగా, నిపుణులచే వెదురుతో చేసే బుట్టలు, అలంకరణ , నిత్యజీవితంలో ఉపయోగపడే వివిధ వస్తువుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలు, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకుని ఆర్థికంగా ఎదగాలని అధికారులు కోరారు. ఈ కార్య క్రమంలో డిఆర్డిఏ రవీందర్, ఎంపీడీవో పుల్లరావు , ఏం ఆర్ ఓ రాజ లింగు ఇతర మండల స్థాయి, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఎప్రిల్ 29 ,( ప్రజాజ్యోతి ).తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజలకు మెరుగైన పౌరసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం పట్టణంలోని, అర్బన్ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయానికి సంబంధించిన అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రతీ రిజిస్టరు, రికార్డును పకడ్బందీగా నిర్వహించాల న్నారు. ఉద్యోగులు తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు ఆయా పౌర సేవల ధ్రువీకరణ పత్రాలకు చేసుకున్న దరఖాస్తులు వెంట వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ పౌర సేవల ధ్రువీకరణ పత్రాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులంతా ప్రతి రోజు కేంద్ర కార్యాలయం లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ రాజు, కార్యాలయ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ కమి షనర్గా జగదీశ్వర్ గౌడ్ ని యామకం



ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30,( ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన విభాగంలో ప్రభు త్వం కీలక బదిలీలు చేపట్టిం ది. ఇందులో భాగంగా నిర్మల్ మున్సిపల్ కమిషనర్గా పని చేస్తున్న ఎ. జగదీశ్వర్ గౌడ్ను ఆదిలాబాద్ మున్సిపల్ కమి షనర్గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ జారీ చేసిన జీవో ఆర్టీ నంబర్ 487 (తేదీ: 29.04.2026) ప్రకారం ఈ ని యామకం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు మున్సి పల్ కమిషనర్లను బదిలీ చే స్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణ యంలో భాగంగా, జగదీశ్వర్ గౌడ్ను తక్షణమే ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించింది. గతంలో సైతం ఆదిలాబా ద్ క మిషనర్గా పనిచేసిన కాలం లో పట్టణ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారు. ఇప్పుడు మళ్ళీ జిల్లా కేంద్రానికి కమిష నర్గా రానుండటంతో, స్థానిక పట్టణ సమస్య ల పరిష్కారం, అభివృద్ధి పనులపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. నియామక ఉత్తర్వులు వెలువడటంతో ఆయన త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నారు.

## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన అనిల్ జాదవ్

**-హాస్పిటల్ లోని సమస్యపై సంబంధిత శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్**

**-డాక్టర్ల కొరతపై జిల్లా కలెక్టర్ దృష్టికి**



బోథ్,ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం నాడు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజు రోజుకు ఎండలు విపరీతంగా మండుతున్న కారణంగా ప్రజలు అప్రమ త్తంగా ఉండలి అని సూచించారు. అలాగే అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇంటి నుండి బయటికి రావద్దు అని అన్నారు. ప్రపంచంలోనే మన జిల్లా 10 వ స్థానంలో ఉన్నట్టుగా తెలిపారు. తీవ్రమైన ఎండల దృశ్య ప్రజలు పనులు వీలైనంత తొరగా ముగించుకొని ఇంటికి చేరుకొవాలి అని అన్నారు. అదేవిధంగా నూతన ఆసుపత్రి భవనం వీలైనంత త్వరలోనే అందుబాటులో కి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవీంద్ర ప్రసాద్, డాక్టర్లు,ఎలక్ట్రిసిటీ ఏ ఈ స్థానిక సర్పంచ్ ఉన్నారు.

## గడువులోగా ప్రగతి ప్రణాళిక పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి**

**నియోజకవర్గాల వారీగా '99 రోజుల ప్రగతి ప్రణాళిక'పై స మీక్ష**



ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి) జిల్లాలో చేపట్టిన '99 రోజుల ప్రగతి ప్రణాళిక' పనులను ని ర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశిం చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియో జకవ ర్గాల వారీగా సంబంధిత శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి నియో జకవర్గంలో జరుగుతున్న పనుల పురోగతిని, నిధుల వినియోగం పై సమీక్షించి మాట్లాడుతూ, ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన ప్రతి పనిని అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఇం దులో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. నియోజకవర్గ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను నిరంతరం పర్య వేక్షించాలని సూచించారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న సివిల్ పనులు, డ్రైనేజీ వ్యవ స్థ, వీధి దీపాల ఏర్పాటు, పా రిశు ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడ దని హెచ్చరిస్తూ, ప్రభుత్వ ల క్ష్యాలకు అనుగుణంగా అధి కారులు సమన్వయంతో పని చేసి జిల్లాను ప్రగతి పథంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు క లెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, డీఆర్డీఏ పీడీ రవీందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం గాదిగూడ మండలంలోని పిప్రి (కొలం గూడ) గ్రామంలో ఆయన ఆక స్మికంగా పర్యటించి ఇందిర మ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అ మలు చేస్తున్న 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న పలు ఇళ్లను స్వయం గా సందర్శించిన కలెక్టర్, పనులనాణ్యతను తనిఖీ చేయడంతో పాటు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగా మంజూరైన ఇళ్ల నిర్మా ణాలను నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నిర్మాణ ప్రక్రి యలో ఎక్కడా నాణ్యతలో పించకూడదని, ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ లబ్ధిదారులకు తగిన సూచనలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా బిల్లుల చెల్లింపు విషయంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కల గకూడదని అధికారుల ను ఆదేశించారు. పనులు పూర్తయి న వెంటనే దశల వారీగా ఎంబీ రికార్డు చేసి, త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు స్పష్ట మైన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కాలనీలలో కేవలం గృహ నిర్మాణమే కాకుండా, విద్యుత్, తాగునీరు, మురుగునీటి కాలువల వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచే సి పనులను వేగవంతం చే యాలని ఆయన ఆదేశించా రు.ఈ పరిశీలనలో స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏం ఆర్ ఓ సత్యనారాయణ, రెవె న్యూ సిబ్బంది, హౌసింగ్, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తది తరులు పాల్గొన్నారు.

# సిసిఐ పరిశ్రమ పునః ప్రారం భంగాలికి ఎయిర్ పోర్ట్ అంశంతో కాల యాపన

## ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే తీరు పై మాజీ మంత్రి ఆగ్రహం



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30,( ప్రజా జ్యోతి)** సీసీఐ పరిశ్రమ పునర్ ప్రారంభం పై స్థానిక ఎమ్మెల్యే, ఎం పీ స్పష్టత ఇవ్వకుండా గాలికి వదిలేసి ఎయిర్పోర్ట్ అంశంతో ఇటు భూ నిర్వాసితులను మరోపక్క పట్టణ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచే స్తూ రాజకీయ పబ్బం గడప డం మానుకోవాలని మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వారి స్వలాభాల కోసం సీసీఐ పరిశ్రమను తాకట్టు పెట్టి అక్కడి భూ నిర్వాసితులతో పాటు ఉద్యోగులను మోసం చేయడం సమంజసం కాదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు.భూ నిర్వాసితు లతో బెల్లూరి గ్రామంలో ఏర్పా టు చేసిన సమావేశంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు.భూ నిర్వాసితులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను వెళ్ళబుచ్చారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో సీసీఐ పరిసర ప్రాం తాల రైతులు ఉద్యోగులకు తీవ్ర నిరాశ మిగులు స్తోందన్నారు.. రైతులకు ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా రైతుల భూములను లాక్కోవడంపై మండిపడ్డారు స్థానిక ఎంపీ ఎమ్మెల్యే యువతకు ఇక్కడి భూమి నిర్వాసితులకు భరో సా కల్పించేల స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం కమషన్ల కోసమే ఎమ్మెల్యే,ఖ ఎంపీ పనిచేయడం మాని జిల్లా అభివృద్ధి ప్రయోజనం కోసం పని చేయాలన్నారు. లేని యెడల రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొ వల్సి వస్తుందని హెచ్చరించా రు. గతంలో పలుసార్లు ఎన్ని కలలో మోడీ అమిత్ షా సై తం ఆదిలాబాద్ సిమెంట్ పరి శ్రమను ప్రారంభం చేస్తామని చెప్పి అదిలాబాద్ ప్రజలను, యువతను మోసం చేయడం వారికి తగదన్నారు. సిమెంట్ పరిశ్రమపై కనీస స్పష్టత ఇవ్వ లేని దినస్థితిలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఉండిపోవడం వారి ఆ సమర్ధతకు నిదర్శనం అన్నారు. భూ నిర్వాసితులకు బి ఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సీసీఐ పునర్ ప్రా రంభించే వరకు ధర్నా నిరసన కార్యక్రమాలతో కేంద్రరాష్ట్ర ప్రభుత్వల ను ఎదుర్కొంటామ న్నారు.. ఈ కార్యక్రమంలో నా యకులు ఇజ్జగిరి నారాయణ, కస్తాల అరుణ్, బొల్లు ఈశ్వర్ దాస్, కస్తాల ప్రేమల,విఠల్, అంశెట్టి రాజన్న, సంకేత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నే డు ఆర్టీసీ కార్మికులతో సంబు రాలు



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)** కాంగ్రె స్ పార్టీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మి కులతో కలిసి సంబరాలు జరు పనున్నట్లు డిసిసి అధ్యక్షుడు నరేష్ జాద వ్ ఒక ప్రకటనలో తెలిపా రు. నేడు ఉదయం 09:00 ల కు అదిలాబాద్ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపు తున్నట్టు తెలిపారు.ఇటీవల ఆర్టీసీ కార్మికుల సమ్మె సందర్భంగా ఆర్టీసీ కార్మికులతో చర్చించి న రాష్ట్ర ప్రభుత్వం వారి డిమాం డ్లను పరిష్కరించి ఆర్టీసీని ప్ర భుత్వంలో విలీనం, ఆర్టీసీ ఉద్యోగులకు 11 శాతం పి ఆ ర్సి ప్రకటించి వారి డిమాండ్ల ను పరిష్కరించిన సందర్భం గా నేడు ఉదయం 09:00 గంలకు ఆదిలాబాద్ పట్టణం లోని ఆర్టీసీ బస్ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులతో కలిసి సం బురాల కార్యక్రమం ఉంటుందని, జిల్లా లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై విజయ వంతం చేయాలని కోరారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారు లకు మరో అవకాశం

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30, (ప్రజా జ్యోతి)**రాష్ట్రంలోని ప్లాట్ల యజమా నులకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. పెండింగ్‌లో ఉన్న లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ ఆర్ ఎస్) ఫీజుల చెల్లింపులపై ఏకంగా 25 శాతం భారీ రాయి తీని ప్రకటిస్తూ ప్రభుత్వం బు ధవారం కీలక ఉత్తర్వులు జా రీ చేసింది. మున్సిపల్ పరిపా లన, పట్టణాభివృద్ధి శాఖ ప్ర త్యేక ప్రధాన కార్యదర్శి జయే శ్ రంజన్ ఈ మేరకు జీవో నం బర్ 131ను విడుదల చేశారు. ఎల్ఆర్ఎస్ -2020 కింద దర ఖాస్తు చేసుకున్న అర్హులైన ప్లా ట్ యజమానులకు ఈ వెసు లుబాటు కల్పించినప్రభుత్వం 2026 మే 1 నుంచి జులై 31 వ తేదీ వరకు మూడు నెలల కాలంలో ఫీజు చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేసింది. సాధారణ మధ్య తరగతి ప్రజలకు ఆర్థికంగా పెద్ద ఊరట నిస్తూనే, ఏ ళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలనే సంకల్పంతో సరార్ ఈ నిర్ణయం తీసుకు న్నది. ఈ అరుదైన అవకాశా న్ని ప్లాట్ల యజమానులు స ద్వినియోగం చేసుకొని తమ ఆస్తులను క్రమబద్దీ కరించు కోవాలని అధికారులు సూచి స్తున్నారు. ప్రభుత్వ తాజా ని ర్ణయంతో వేల సంఖ్యలో ఉన్న ప్లాట్ల యజమానులకు భారీ గా ఆర్థిక ప్రయోజనం చేకూర నున్నది.

## రైతు ఆమరణ దీక్షను భగ్నం చేసిన పోలీసులు



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30,( ప్రజా జ్యోతి)** రైతులకు ఇచ్చి న హామీలను నెరవే ర్చాలని డిమాండ్ చేస్తూ ఓ రైతు అమరణ దీక్షకు పూ నుకోగా పోలీసులు అదీక్షను భగ్నం చేశారు. రైతులు అం దరికి 2 లక్షల రుణమాఫీ చేయాలనీ, రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాలో ఒకేసారి వేయాలని, రైతుల పంటలు పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలనీ డిమాండ్ తో గురువారం జిల్లా కలెక్టరేట్ ముందర కిషోర్ రావు అనే రైతు ఆమరణ దీక్షకు కూర్చున్నారు. ఈ విష యం తెలుసు కున్న పోలీసులు అక్కడికి చేరుకుని రైతు కిషోర్ రా వుని బల వంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టే షన్ కు తరలించారు.

## కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కు చెందిన షేక్ సలీం

**కుమార్తె సబానాజ్ పదవ తరగతి పరీక్షల్లో ఉర్దూ మీడియం నుండి 415 మార్కులతో ఉత్తీర్ణత**

**శుభాకాంక్షలు తెలిపిన కాలనీవాసులు, బంధువులు:బిబిబి**




ఏప్రిల్ 30, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కు చెందిన షేక్ సలీం కుమార్తె సభానాజ్ ఎనిమిదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం నుండి చదువుకుంటూ 9 వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉర్దూ మీడియంలో విద్యాభ్యాసం కొనసాగించారు. ప్రస్తుతం వెలువడిన 10వ తరగతి ఫలితాల్లోఉర్దూ మీడియం నుండి 415 పొంది ఉత్తీర్ణ త సాధించడంతో కాలనీ వాసులు,చుట్టాలు, బంధు వులు హర్షం వ్యక్తం సభా. నాజ్ అభినందించారు. రానున్న రోజుల్లో సబా నాజ్ ఉన్నత చదువులు చదివి, మంచి స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షిస్తూ అల్లా తో ప్రార్థించారు.

## యాక్షన్ మోడ్‌లోకి కేటీఆర్

**హైదరాబాద్**

రంగంలోకి కేటీఆర్.. ఫస్ట్ స్టెప్‌లోనే సంచలన నిర్ణయం! బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. రాష్ట్ర స్థాయి కమిటీని అలానే ఉంచి.. జిల్లా, మండల స్థాయి కమిటీలను వెంటనే రద్దు చేశారు. ఇదేసమయంలో తన విచక్షణ మేరకు కీలక నేతలను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో తొలి అడుగుగా.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై కేటీఆర్ దృష్టి పెట్టారు. దీనిలో జరిగే అవకతవకలను గుర్తించే బాధ్యతను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌కు అప్పగించారు.హైదరాబాద్, సికింద్రాబాద్‌లో చేపట్టిన సర్ ప్రక్రియలో అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీలు చేతులు కలిపే ప్రమాదం ఉందని.. బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించే అవకాశం ఉందని కేటీఆర్ అంచనా వేశారు. ఈ క్రమంలో నకిలీ ఓట్లు, దొంగ ఓట్లను గుర్తించడం తోపాటు.. బీఆర్ ఎస్ అనుకూల ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించకుండా చూడాలని తలసానికి కేటీఆర్ సూచించారు. దీనికి సంబంధించి పార్టీ తరఫున కార్యకర్తలను నియమించుకుని పర్యవేక్షించే అవకాశం ఆయనకు కల్పించారు. ఏ ఒక్క బీఆర్ ఎస్ సానుకూల ఓటు కూడా పోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.గత ఏడాది జరిగిన.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించారని.. అందుకే తాము నష్టపోయామని చెప్పారు. ఈ నేపథ్యంలో గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సర్ ప్రక్రియను అత్యంత నిశితంగా పరిశీలించాల ని సూచించారు. అదేవిధంగా రాబోయే ఎన్నికలపైనా కేటీఆర్ ముందస్తుగానే సమీక్షలు నిర్వహించారు. ఏయే నియోజకవర్గాల్లో ఏమేరకు సానుకూలత ఉందన్న విషయాన్ని ఆరా తీశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువె ళ్లాలని ఆయన సూచించారు. ప్రజల మధ్య ఉండే నాయకులకే గుర్తింపు ఉంటుందని తేల్చేశారు. తన సోదరి కవిత రాజకీయాలు..

# 18నుండి 60 సంవత్సరాల వారికి కొత్త పాస్పోర్ట్, పాన్, ఆధార్ కార్డ్,ఓటర్ ఐడి కార్డ్ లా నమోదు మార్పులు చేర్పులు, ఎడిట్

**ఆన్లైన్ సెటప్ వేసవి ప్రత్యేక ఆఫర్లు కేవలం 1,999 రూపాయలు మాత్రమే మే1 నుండి మే 5 వరకు మాత్రమే**

**ఆన్లైన్ సెంటర్ యజమాని మొహమ్మద్ మోయిన్ అహ్మద్ ఖాన్:**









ఏప్రిల్ 30, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మండలం ఈద్గా కాలనీ నియర్ ఫాతిమా కాన్వెంట్ హై స్కూల్ రోడ్ సిఎస్సి అనస్ ఆన్లైన్ సర్వీస్ సెంటర్ యజమాని మొహమ్మద్ మోయిన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.... సిఎస్సి ఆన్లైన్ సర్వీస్ సెంటర్ లో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు గలవారికి ఈ క్రింది సేవలు అందుబాటులో ఉన్నాయ ని అన్నారు. అవి కొత్త పాస్పోర్ట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డ్,ఓటర్ ఐడి కార్డ్ లా మార్పులు చేర్పులు,ఎడిట్ ఆన్లైన్ సెటప్ వేసవి ప్రత్యేక ఆఫర్లు కేవలం 1999/రూపాయలు మాత్రమే చేయడం జరుగుతుందని అన్నారు. ఆఫర్లు సేవలు కేవలం మే 1 నుండి మే 5 వరకు వినియోగ దారులకు అందుబాటులో ఉండి చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ సేవలను వినియోగ దారు లు సద్వినియో గం చేసుకో వాలని తెలిపారు. వీటికి కావలసిన డాక్యుమెంట్ అవసరమైన పత్రాలు ఈ విధంగా సమర్పించాలని అన్నారు.

(1)కొత్త పాస్‌పోర్ట్ స్లాట్ అపాయింట్‌మెంట్ అవసరమైన పత్రాలు సర్టిఫికేట్ అండ్ ఆధార్ కార్డు లేదా పాన్ కార్డ్,ఆధార్ కార్డు

(2)ఆధార్ ఆన్‌లైన్ ప్రాసెస్(జిల్లా/రాష్ట్ర మార్పు),అవసరమైన పత్రాలు:ఆధార్ కార్డు ఓటర్ ఐడి కార్డు

(3) పాన్ కార్డ్ కార్డు (కొత్త -- ఫిజికల్ కార్డు)

అవసరమైన పత్రాలు:ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డ్,2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,(4) ఓటర్ ఐడి కార్డు ఆన్‌లైన్ ప్రాసెస్(కొత్త)

**అవసరమైన పత్రాలు:** ఆధార్ కార్డు,1 పాస్‌పోర్ట్ సైజు ఫోటో,వెంట తీసుకు రావాలని అన్నారు.ముఖ్యమైన గమనిక అన్ని పత్రాల్లో స్పెల్లింగ్ సరిగా ఉండాలని తెలిపారు.ఆధార్ కార్డు,అప్డేట్ అయి ఉండాలని అన్నారు. ఓటిపి కోసం ఆధార్ మొబైల్ నంబర్‌కు లింక్ అయి ఉండాలి తెలిపారు. దరఖాస్తుతోపాటు మాన్యు వల్ డాక్యుమెంట్స్ సమర్పించాలని తెలిపారు.మొత్తం ప్రక్రియ దశల వారీగా పూర్తి చేయబడు తుందని అన్నారు. ఈ ఆన్లైన్ సెటప్ ప్రక్రియ ప్రత్యేక ఆఫర్ కేవలం 1999/-రూపాయలు మాత్రమే చెల్లించవలసి ఉంటుందని అన్నారు. ఈ ఆఫర్ 24 గంటలు అందు బాటులో ఉంటుందని అన్నారు. ఈ సేవలు సి.ఎస్.సి, అనాస్ ఆన్ లైన్ సర్వీస్ సెంటర్ లో రేపటి నుండి అనగా మే/1/ 2026 నుండి మే/5/ 2026 వరకు కొనసాగు తాయని అన్నారు. ఉదయం: 8:30 నుండి-- మధ్యాహ్నం12:30 వరకు అదేవిధంగాసాయంత్రం: 4:00 నుండి -- 8:00 వరకు కొనసాగుతాయని అన్నారు. అనాస్ ఆన్లైన్ సర్వీస్ సెంటర్ చిరునామ వివరాలు:ఈద్‌గాహ్ కాలనీ, ఫాతిమా కన్వెంట్ హైస్కూల్ రోడ్ కాగజ్ నగర్, కే.బి. ఆసిఫాబాద్ జిల్లా,తెలంగాణ -- 504 296 సెల్ నంబర్ కు: 9959074518 సంప్రదించాలని మొహమ్మద్ మోయిన్ అహ్మద్ ఖాన్ తెలిపారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 30,( ప్రజా జ్యోతి)**ఈ నెల (మే )3 న నిర్వహించ నున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను జి ల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికా రులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ నీట్ పరీక్ష విద్యార్థుల భవిష్యత్తుతో కూడుకున్నదని, ఏ చిన్న పొరపాటుకు తావు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, తగినంత వెలుతురు, ఫర్నిచర్ ఉండేలా విద్యాశాఖ అధికారులు పర్య వేక్షించాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని, అక్కడ ఏఎన్ఎంలతో పాటు అవసర మైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆరోగ్య శాఖను ఆదే శించారు. అభ్యర్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా అదనపు ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, క్రమశిక్షణ విషయంలో రాజీ పడకూడదని, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జి రాక్స్ సెంటర్లను తప్పని సరిగా మూసివేయాలని ఆదేశించారు. నిర్ణీత సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను అనుమతించే ప్రసక్తి లేదని, విద్యార్థులు ఈ నిబంధనను గమనించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఇతర అధికారులు, విద్య, వైద్యం, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.